

రహదారిపై రోడ్డు ప్రమాదాలు తగ్గించాలి : ఎస్పీ

బాలానగర్ : జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. .సోమవారం బాలానగర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద ట్రాఫిక్ నియంత్రణ గురించి మాట్లాడుతూ బాలానగర్ నుండి భూత్పూర్ వరకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. అవసరం ఉన్న చోట బ్రాకెట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. జాతీయ రహదారి పైన ప్రైవేటు వాహనాలు మితిమీరి ప్రయాణం చేయిస్తున్న వాహనాలను సీజ్ చేయాలని అన్నారు.ఈ వేసవికాలంలో రోడ్డుపైన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్ డీఎస్పీ మహేష్, జడ్చర్ల రూరల్ సిఐ జమ్ములప్ప,బాలానగర్ ఎస్ఐ జయప్రసాద్, రాజపూర్ ఎస్సై రవీందర్ రెడ్డి పాలూరు ఉన్నారు.


కంటి వెలుగు సిబ్బందికి ఎంతో ఉపయోగం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కంటివెలుగు పోలీస్ శాఖ సిబ్బందికి ఎంతో ఉపయోగమని జోన్ 7 జోగులాంబ డిఐజి ఎస్ ఎల్ చౌహాన్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కవాతు మైదానం నందు పోలీస్ శాఖ తరఫున సిబ్బందికి రెండు రోజులు కంటివెలుగు కార్యక్రమం చేపట్టారు,. జోన్-7 జోగులాంబ ఎస్ఎల్ చౌహాన్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె నరసింహ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ,అదనపు ఎస్పీఏ రాములు,డీఎస్పీలు ఆదినారాయణ, వెంకటరమణారెడ్డి, లక్ష్మణ్ , శ్రీనివాసులు, పోలీస్, వైద్య సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

రైతుకు రుణమాఫీ ఏదీ ?

- లక్ష రూపాయల మాఫీ 25 వెలకే పరిమితం
- మిత్తికి చాలని సహాయం
- మాఫీ కోసం ఎదురు చూస్తే రెండింతలైన అప్పు
- కష్టాల్లో రైతులు



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి ఎన్నికల్లో గెలవగానే హామీలను గాలికి వదిలేయడం పాలకులకు పరిపాటిగా మారింది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికల్లో లక్ష వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. ఒకే దఫా కాకుండా దశలవారీగా రుణమాఫీ చేయడంతో లక్ష రూపాయల అసలుకు నాలుగేళ్లలో మరో లక్ష మితి అయింది. బ్యాంకుల విషయంలో రైతులు డిఫాల్ట్ గ మారారు. దీంతో రైతులపై నమ్మకం కోల్పోయి రుణాలు సక్రమంగా ఇవ్వడం మానేశారు. 2018 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి రుణమాఫీని ప్రకటించింది. లక్ష వరకు రైతు రుణాలను మాఫీ చేస్తామని దశలవారీగా అమలు చేస్తామని తెలిపింది. చెప్పిన వివరాల ప్రకారం నాలుగేళ్లలో రుణమాఫీ పూర్తి కావాల్సి ఉంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 4 లక్షల మంది రైతులు రెండు కోట్ల వరకు అప్పులు ఉన్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించి దాదాపు నాలుగేళ్లు గడిచింది. అయినా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరగలేదు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న తెలంగాణలో ఇప్పట్లో రుణమాఫీ నిధులు విడుదల చేయడం కష్టంగా మారింది. కేంద్రం సహకరించకపోతే రుణమాఫీకి మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.



గిట్టుబాటు గాని సాగుతో అప్పుల్లో కూరుకుపోయిన రైతుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించింది. ప్రైవేటు అప్పుల నుంచి ఉప శమనం లభిస్తుందని రైతులు ఆశపడ్డారు. 2014లో జరిగిన ఎన్నికల్లో మాఫీ ప్రకటించి నాలుగు సంవత్సరాలు కాలయాపన చేశారు. లక్ష రూపాయల రుణానికి మాఫీ వస్తుందని ఆశపడిన రైతులు బ్యాంకులకు కిస్తులు చెల్లించడం మానేశారు. దశలవారీగా రుణమాఫీ అంటూ మెలిక పెట్టడంతో ఐదేళ్లకు లక్ష రూపాయలు మాఫీ చేసినప్పటికీ మితికే సరిపోయిందని రైతులు అన్నారు. 2018లో మరోసారి మాఫీ ప్రకటించారు. నాలుగేళ్లు పూర్తైనా రుణమాఫీ కేవలం 25 వల వరకు పరిమితమైంది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి

దశలవారీగా రుణమాఫీ చేస్తామారడం రైతులను వంచన చేయడమే. 2014లో చేసిన రుణమాఫీ దశలవారీగా చేయడం వలన అసలు కంటే మిత్తి ఎక్కువైంది. 2018లో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు 25 వేల లోపు రుణాలు ఉన్న వారికి మాత్రమే మాఫీ చేశారు. మిగతా వారికి రుణమాఫీ చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే రుణమాఫీ ప్రకటించాలి.

సి బాల్‌రెడ్డి,
రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్

'ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మాణిక్ రెడ్డిని గెలిపించాలి '

నవ తెలంగాణ- మిడ్జిల్



మహబూబ్ నగర్ రంగారెడ్డి హైద్రాబాద్ ఉపాధ్యాయ నియోజ కవర్గ అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని మిడ్జిల్ , కాలేజ్ , ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలిసి మాట్లా డారు. ఉపాధ్యా యుల పక్షాణ పోరాడే టీఎస్ యుటిఎఫ్ ఉమ్మడి అభ్యర్థి మాణిక్ రెడ్డి అని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల కోసం మరియు ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేసే మాణిక రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, రాష్ట్ర సీనియర్ నాయకులు కిష్టయ్య, జిల్లా ఉపా ధ్యక్షులు నర్సిములు ,జిల్లా కార్యదర్శి మణ్యం , మిడ్జిల్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటయ్య,జడ్చర్ల ప్రధాన కార్యదర్శి .కృష్ణయ్య ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే చోటు గుర్తింపు

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లాలో 44వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించినట్లు జిల్లా ఎస్పీ కే నరసింహ తెలిపారు. సోమవారం జిల్లాలోని బాలానగర్ నుండి అడ్డాకుల వరకు విస్తరించి వున్న 44 లో జాతీయ రహదారి లో ఎక్కుగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలను (బ్లాక్ స్పాట్స్) పోలీస్ అధికారులు, అధికారులతో సందర్శించి క్రింద కనపరచిన ప్రదేశాలను గుర్తించారు. అందులో బాలానగర్ రోడ్, పెద్దయపల్లి, కేతిరెడ్డపల్లి, రంగారెడ్డిగూడ, రాజాపూర్ రోడ్, ముదిరెడ్డిపల్లి, పోలేపల్లి, గొల్లపల్లి, బూరెడ్డిపల్లి, మల్లెబోయిన్పల్లి, తాటికొండ, గాజులపేట, జానంపేట, మూసాపేట్, వేముల రాడ్, కొమిరెడ్డిపల్లి, కందూరు, కతవరం ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ ప్రదేశాలలో కొన్నిలోపాలను గుర్తించి ప్రమాద నివారణ చర్యలకు క్రింది విధంగా సూచనలు జారీ చేయడం జరిగిందన్నారు హైవే నందు ప్రతి జంక్షన్లలో బారికేడ్స్, విలేజ్ రోడ్డు హైవేకి కలిసేచోట స్పీడ్ బ్రేకర్స్ తెల్ల రంగు చారలు గీతలు మరియు ప్రమాద సూచికల ఏర్పాటు చేయాలన్నారు, రోడ్డు ఇంజనీరింగ్ లోపాలను గుర్తించి వాటిని సరిచేయాలని చర్యలను ఆదేశించారు, వాహన వేగాన్ని నియంత్రించే ట్రాఫిక్ చర్యలు, మోటారు వాహన చట్టం ఉల్లంఘన పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతసంవత్సరంతో పోల్చుకుంటే వాహన ప్రమాదాలు మరియు మరణాలు సంఖ్య తగ్గించుటకు చర్యలు చేపట్టాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారికి మరియు పోలీస్ అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమములో డీఎస్పీ మహేష్, జడ్చర్ల రూరల్ సీఐ చములప్ప, భూత్పూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రజిత రెడ్డి, పాల్గొన్నారు.

కరాటే పోటీలలో కింగ్ షాట్ ఖాన్ విద్యార్థులే విజేతలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జాతీయ స్థాయి కరటి పోటీలలో కింగ్ షాట్తో ఖాన్ విద్యార్థులు గెలుపొంది విజేతలుగా నిలిచారని మాస్టర్ జహంగీర్ భాష కాద్రి తెలిపారు. సోమవారం జడ్చర్ల మున్సిపాలిటీలోని, సత్యనారాయణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన, 4, వా జాతీయ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్, 2023 పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు, వివిధ రాష్ట్రాల నుంచి, ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర కర్ణాటక తమిళనాడు, చెందిన విద్యార్థి విద్యార్థులు పాల్గొన్న మన విద్యార్థుల పై చేయి అని తెలిపారు. ఈ పోటీలకు, మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన , కింగ్ షోటోకాల్ కరాటే ఇండియా, గాంధీ రోడ్ బ్రాంచ్ కి చెందిన విద్యార్థులు పాల్గొని అద్భుతమైన ప్రతిభ చూపి పథకాలు సాధించా రన్నారు. నా విద్యార్థుల ఆట తీరుకు ప్రత్యర్థులను, చెమటలు పట్టించారని వారు అన్నారు.,,బంగారు వెండి పథకాలు సాధించడం ఎంతో గర్వకారణమని తెలిపారు. వీరిలో కాటాస్ , విభాగంలో, ఖాజా పాషా,, సాబీర్ పాషా, బంగారు పథకాలు,,,గణేష్, మునాజా సదాఫ్,, ఉమ్మే ఇమాన్,, వెండి పతకం సాధించారు,, బాలికల విభాగంలో,, కాటా స్, విభాగంలో,,నస్రహ్ బేగం,, బంగారు పతకం సాధించారు, పథకాలు సాధించిన విద్యార్థి విద్యార్థినులకు, ఈ విద్యార్థులకు కింగ్ షోతో ఖాన్ కరాటే డు ఇండియా, కమిటీ సభ్యులు అభినందించడం జరిగింది, వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో పథకాలు సాధించాలని వారు విద్యార్థులకు సూచించడం జరిగింది, ఈ విద్యార్థులు విజయానికి సహకరించిన తల్లిదండ్రులను వారు అభినందించడం అభినందించారు.

అంగన్‌వాడీ రాష్ట్రవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

జడ్చర్ల: అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ ప్రైవేటీకరణ ను ఆలోచన విరమించుకోవాలని వచ్చేనెల 1,2,3,తేదీల్లో రాష్ట్రవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తెలుగు సత్తయ్య పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు.వీటిని పరిష్కరించాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నాయని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కొరకై మార్చి 1. 2. 3 తేదీల్లో జడ్చర్ల సీడీపీఓ ఆఫీస్ ముందు వంట వార్పు కార్యక్రమం ర్యాలీ, ఉంటుందని సిఐటియు పిలుపునిచ్చిందన్నారు.

సామూహిక వివాహాల కోసం దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ- హన్వాడ

మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని నిరుపేద అవివాహిత స్త్రీ పురుషులు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, శాంతా నారాయణ గౌడ్ చారిటబుల్ ట్రస్టుల ఆధ్వర్యంలో మే 7న ఆదివారం మన్నెంకొండ దేవస్థానం శ్రీ అలివేలు మంగతాయారు సన్నిధిలో పై ట్రస్టుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని కన్వీనర్ ఎంవి సుబ్బయ్య సోమవారం మండల కేంద్రంలో ఎంపీపీ బాలరాజ్ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుపేదలైన అవివాహిత యువతి యువకులు మే 15 నుండి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. హన్వాడ మండలంలో ఎంపీపీ బాలరాజ్ రైతు సమన్వయ సమితి మాజీ డైరెక్టర్ రమణారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్ మూడో డైరెక్టర్ కొండ బాలయ్య గార్లను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు రాజు యాదవ్ ,సీనియర్ నాయకులు బి నరేందర్, అనంతరెడ్డి, సర్పంచి వెంకన్న ,కురుమూర్తి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ నిర్మాణానికి రెండు లక్షల విరాళం

నవతెలంగాణ - ఊరుకొండ

ప్రపంచ మానవాళి తప్పుడు మార్గంలో నడవకుండా.. సత్ప్రవర్తన కలిగి శాంతియుతమైన మార్గంలో నడవాలనే ముఖ్య ఉద్దేశంతో.. ధర్మబోధ చేసేందుకు వశిష్టాశ్రమ గీతామందిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక సర్పంచ్ బొబ్బిలి సునీత సాంబశివుడు, సదానంద గిరిస్వామిలు అన్నారు. సోమవారం ఊరుకొండ మండల పరిధిలోని రేవల్లి గ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధలతో గీతా పారాయణం.. యజ్ఞం కార్యక్రమాలు నిర్వహించి.. వశిష్టాశ్రమ గీతామందిర నిర్మాణానికి భూమి పూజ సర్పంచ్ బొబ్బిలి సునీత సాంబశివుడితో కలిసి భూమి పూజ నిర్వహించారు. రెండు రోజులుగా అత్యంత భక్తి శ్రద్ధలతో యజ్ఞ పూజలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమ నిర్మాణానికి స్థానిక సర్పంచ్ రూ.25,116/- విరాళంగా అందజేశారు. అదేవిధంగా గ్రామస్తులు, భక్తులు కలిసి సుమారు రెండు లక్షల వరకు విరాళాలు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొబ్బిలి సునీత సాంబశివుడు, సుదానంద గిరిస్వామి, శివానంద స్వామి, పరమాత్మానంద గిరి స్వామి, ఎంపిటిసి లావణ్య అమరేష్ రెడ్డి, ఉప సర్పంచ్ నరసింహ, నాయకులు బచ్చల కూర రమేష్, రవీందర్, వెంకటమ్మసాయిలు, షఫీ, గ్రామ పెద్దలు జి వెంకట్ రెడ్డి, రాజలింగం, బుచ్చిరెడ్డి, హనుమంత్ రెడ్డి, రామ్ రెడ్డి, రఘు మా రెడ్డి, జగత్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, అయూబ్ పాషా, గీతా పారాయణ భక్తులు, పరిసర గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నల్లగొండ జిల్లా మిర్యాల గూడలో జరుగుతున్న గిరిజన మూడో మహాసభలను జయ ప్రదం చేయాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ పిలుపునిచ్చారు. సోమవారం గిరిజన సంఘం రాష్ట్ర మహాసభల గోడపత్రికను ఆయన ఆధ్వర్యంలో విడుదల చేశారు. కొల్లాపూర్ తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజు మిర్యాలగూడలో జరిగే తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలనితెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ మండల ఉపాధ్యక్షులు ఏం భాష నాయక్ కోరారు. రాష్ట్రంలో గిరిజన ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ గిరిజన సంఘం నిరంతరం పనిచేస్తూ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నదని గుర్తుచేశారు. ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుండి ఎన్నిక చేయబడిన వెయ్యి మంది ప్రతినిధులతో వివిధ రంగాల్లో కృషి చేస్తున్న మేధావులు ఉద్యమకారులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలవత్ చంద్రు నాయక్ , సుభాష్ నాయక్, రవి నాయక్, శ్రీకాంత్ నాయక్, నాని నాయక్ ,బన్నీ నాయక్ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ మిడ్జిల్



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన పేద ప్రజలు కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని రాణి పేట గ్రామంలో సర్పంచ్ నిరంజన్ తో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దృష్టిలో ఉన్న పేద ప్రజలందరికీ ప్రభుత్వమే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలను కూడా అందజేస్తుందని తెలిపారు. గ్రామస్థాయి నుండి అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే అని తెలిపారు. ప్రజలు కూడా పనిచేసే ప్రభుత్వాలను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణకుమార్, సూపర్వైజర్లు మరియమ్మ హెల్త్ అసిస్టెంట్లు దేవయ్య, జంగయ్య ఏఎన్ఎంలు అంజలి, రాజేశ్వరి, కంటి వెలుగు సిబ్బంది ,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

అమ్మాయిలకు రక్షణ కల్పించాలి

- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

నవతెలంగాణ - మహబూబ్ నగర్

అమ్మాయిలపై జరుగుతున్న ర్యాగింగ్ అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రీతి నివాళి ఘటిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ రోజురోజుకు అమ్మాయిల పైన దాడులు ర్యాగింగ్ పెరిగి పోతు న్నాయి. కాబట్టి అమ్మాయిలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ ప్రీతి అనే అమ్మాయి పైన సీనియర్స్ ర్యాగింగ్ చేయడం వలన ప్రీతి కళాశాల ప్రిన్సిపాల్ కు కంప్లైంట్ చేసినా కానీ పట్టించు కోకపోవడం వలన ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని అన్నారు. యాజమాన్యాలు కనీసం స్పందించక పోవడం వలన దాడులు పెరిగిపోతున్నా యన్నారు. కావున కళాశాల యజమాన్యం పైన ర్యాగింగ్ చేసిన సీనియర్స్ ను సస్పెండ్ చేసి ఇంకా ఏ విద్యార్థికి కూడా అలా జరగకుండా ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నర్సంపేటలోని జమున కళాశాలలో రక్షిత అనే అమ్మాయి పైన రాగింగ్ చేయడం వలన ప్రిన్సిపాల్ కు కంప్లైంట్ ఇచ్చినా కానీ ఎలాంటి స్పందన లేకపోవడం వలన వారి బంధువుల ఇంటికి వెళ్ళిన సందర్భంలో మనస్థాపానికి గురై ఉరివేసుకొని చని పోవడం జరిగింది. ఇలా రోజురోజుకు కళాశాలలో, విశ్వ విద్యాలయంలో చదువుతున్న అమ్మాయిలు పైన దాడులు పెరిగిపోతున్నా గాని కళాశాల యజ మాన్యాలు ఎలాంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరమన్నారు. కావున ఇప్పటికైనా పోలీసు వారు అమ్మాయిలా కళాశాలలో, హాస్టల్లో అవగాహన సదస్సులు పెట్టి అమ్మాయిలకు రక్షణ కల్పించే విధంగా ర్యాగింగ్ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నందు, రాము, అంజనేయులు, మణిక్యాప్ప, తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లో..

హన్వాడ : మెడిసిన్ విద్యార్థి డాక్టర్ ప్రీతి చావుకు కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరిచంద్ర నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో అంబేద్కర్ అంబేద్కర్ చౌరస్తా ముందు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు గిరిజనుల పైన దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. వెంటనే దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సర్పంచులు మూడవత్ శంకర్. లక్ష్మీ నగేష్, జ్యోతి నెహ్రూ,మండల గిరిజన నాయకులు ఉన్నారు.



హన్వాడలో..

మహమ్మదాబాద్: డాక్టర్ ప్రీతి మృతికి కారణమైన వ్యక్తి నీ వెంటనే ఉరితీయాలని ఉమ్మడి గండీడ్ మండల గిరిజన సంఘాల నాయకులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మహబూబ్‌నగర్ తాండూర్ రహదారిపై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి డాక్టర్ ప్రీతి మృతి కారణమైన వ్యక్తి అరెస్టు చేసి నిందితుని ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెంట్యా నాయక్, గీతా పాండు, చంపాభాయి పాండు, పాల్గున, ప్రభు నాయక్, భాష నాయక్, రమేష్ గోర్ సేన నాయకులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : మెడికల్ విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహా కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ తెలంగాణ చౌరస్తాలు ర్యాగింగ్ భూతాన్ని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన గత ఐదు రోజులుగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న రాత్రి మరణించిన మెడికల్ విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యకు కారణమైన నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్,టౌన్ సెక్రటరీ కృష్ణ, నాయకులు శేఖర్, రఘు ,వంశీ ,వెంకటేష్ ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధి ముసుగులో అవినీతి చేస్తున్న మంత్రి'

మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ పట్టణంలో అభివృద్ధి ముసుగులో అవినీతి కీ పాల్పడుతున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్ పై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ కార్యదర్శి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి నటువంటి బిఆర్ఎస్ నాయకులు మరియు మంత్రిగా విధులు నిర్వర్తిస్తున్నటువంటి శ్రీనివాస్ గౌడ్ 2014 నుంచి నిన్నటి వరకు ప్రతిదీ అబద్ధం చెబుతున్నారని వారు అన్నారు. జిల్లా ప్రజలను తన అబద్దాలతో మభ్యపెడుతూ ఒక ఊహాతీతమైన టువంటి చిత్రాలను చూపించుకుంటూ అదే అభివృద్ధి అంటూ మోసపూరితమైనటువంటి కుట్ర చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ తరుపున ఆరోపించారు. గతంలో సీమాంధ్ర పాలనలో ఎంత అభివృద్ధి జరగలో అంత అభివృద్ధి జరగలేదనే కదా మా సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చింది అని గర్వాంగా సమాధానమిచ్చారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, ఏర్పుల నాగరాజు ఎస్ సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్, అజమాత్ అలీ మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్, బండి మల్లేష్ ఓబీసీ టౌన్ ప్రెసిడెంట్,ఎం.డి తాహిర్ టౌన్ వైయస్ పెసిడెంట్, సేవ దళ్ నాయకులు ముజిబ్ మరియు వెంకటలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ప్రభుత్వ రంగ సంస్థల్ని పరిరక్షించాలి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ - మహబూబ్‌నర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ ప్రభుత్వ రంగ సంస్థల్ని పరిరక్షించాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి శివవర్మ అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో రమేష్ నాయక్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏమాత్రం పేదలకు మేలు చేయకపోగా, సంపన్నులకు మేలు చేసే విధంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి నిధుల కొరత, వ్యవసాయానికి నిధుల కొరత పారిశ్రామిక రంగానికి ఆహార సబ్సిడీలకు నిధుల కొరత విద్యా రంగానికి ఏమాత్రం మేలు చేయకపోగా పేదలవాడే రోజువారి నిత్యావసర వస్తువుల పైన పెనుబారాలు మోపి ప్రజలను తీవ్రమైన ఇబ్బందుల గురి చేసే విధంగా ఉందని ఈ బడ్జెట్ ను వెంటనే సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని భారీ బడ్జెట్ ప్రవేశపెట్టిన ఇది కార్పొరేట్లకు లాభం చేకూర్చే విధంగా ఉందని అందులో ప్రధానంగా తెలంగాణ రాష్ట్రానికి ఏమాత్రం నిధులు పెంచకపోగా అందులో భాగంగా వెనుకబడిన ఉమ్మడి మహబూబ్ నగర్ నాగర్ కర్నూల్ జిల్లాకు మాచర్ల గద్వాల్ లైన్ నిర్మించడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. నల్లమల్ల అటవీ ప్రాంతం విస్తారంగా ఉన్న ఈ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో పాలకులు అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో వాటిని వెంటనే సవరించి ప్రజలకు మేలు చేసే విధంగా ఈ బడ్జెట్ రూపొందించాలని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎం భాస్కర్ నాయక్, ఎండి సలీం, ముంతాజ్ అలీ, మహమూద్, బత్తిని రాజు, సమీవుల, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు





కోట మైసమ్మకు ప్రత్యేక పూజలు

పెద్దమందడి : మండలంలోని అల్వాల గ్రామంలో దాతల సహకారంతో రూ.50 లక్షలతో కోట మైసమ్మ గుడి నిర్మాణం పూర్తయింది. దీంతో గత మూడు రోజుల నుంచి కోట మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన గ్రామంలో నిర్వహించినట్లు స్థానిక సర్పంచ్ సువర్ణ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం చివరిరోజు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కోట మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. మంత్రి అమ్మ కీ.శే. తారకమ్మ పేరుమీదుగా మీద రూ.50 వేలు గుడి నిర్వాహకులకు అందజేశారు. మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిధుల నుంచి ఐదు లక్షలు గతంలో ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామం తరపున మంత్రిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, లక్ష్మి కాంతారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చిన్న వెంకట్ రెడ్డి, రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఎస్పీని కలిసిన ఎంపీపీ



కొత్తకోట : వనపర్తి జిల్లాకు బదిలీపై నూతనంగా వచ్చిన ఎస్పీ రక్షిత మూర్తిని సోమవారం కొత్తకోట మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గుంత మౌనిక, నాటేల్లి సర్పంచ్ ఎద్దుల లావణ్య, మదనపురం మార్కెట్ కమిటీడైరెక్టర్ భాగ్యలక్ష్మిలు మర్యాదపూర్వకంగా కలి సి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శాలువా, పుల మాలలతో ఘనంగా సన్మానించారు. మీ పర్యవేక్షణలో వనపర్తి జిల్లాను అగ్రగామిగా తీసుకురావాలని ఎంపీపీ కోరారు.

ఎల్‌ఓసీ అందజేత



వనపర్తి : వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం పొలికెపాడ్ ఆముదాల కుంట తండాకు చెందిన శ్రీనుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సీఎం సహాయ నిధి చెక్కును సోమవారం అందజేశారు. శీనుకు చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసీని హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలో మంత్రి నిరంజన్ రెడ్డి లబ్దిదారులకు అందజేశారు.

పోలీస్ ప్రజావాణికి తొమ్మిది ఫిర్యాదులు

వనపర్తిరూరల్ : సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి తొమ్మిదిమంది ఫిర్యాదుదారులు వచ్చారు. ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణికి 5 భూ సంబంధిత, రెండు భార్యాభర్తలు, రెండు పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని ఆమె తెలిపారు.

పరీక్షా కేంద్రాల తనిఖీ ..

వనపర్తి రూరల్ : జిల్లాలో జరుగుతున్నటువంటి ప్రాక్టికల్ పరీక్షలను జాకీర్ హుస్సేన్ సోమవారం తనిఖీ చేశారు. సోమవారం ఉదయం జరిగిన పరీక్షలకు 753 మందికి 79 మంది హాజంయ్యారని 44 మంది గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం జరిగినటువంటి పరీక్షలకు 321 మందికి గాను 306 మంది హాజరయ్యారని 15 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

తాహసీల్దార్, ఎస్ఐలపై చర్యలు తీసుకోవాలి

వనపర్తి రూరల్ : బీసీ కులానికి చెందిన వారు ఎస్సీ సర్టిఫికెట్ పొందేందుకు ప్రయత్నించిన వారిపై, అందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఎర్రమోని యాదగిరి ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజనగరం రాజేష్ మాదిగలు కోరారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తకోట మండలంలో బీసీ కులానికి చెందినవారు ఎస్సీ సర్టిఫికెట్ తీసుకోవడం కోసం ప్రయత్నించగా రెవెన్యూ అధికారులు గుర్తించి కొత్తకోట పోలీస్ స్టేషన్‌లో ఫిబ్రవరి 4న ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఇంతవరకు ఎవరిపై కూడా కేసు నమోదు కాలేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఎస్సీ సర్టిఫికెట్ తీసుకోవాలంటే పంచనామా ,సాక్షులు కావాలని ఈ పత్రాలపై రెడ్డి కులానికి చెందిన వారు సంతకాలు చేశారని, ఇది తప్పని తేలడంతో వీరిని కాపాడడం కోసంకొత్తకోట ఎమ్మార్వో, ఎస్సై లు వీరికి సహక రిస్తున్నారని అన్నారు. వెంటనే తాహసీల్దార్, ఎస్సైని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా సీనియర్ నాయకులు కొమ్ము చెన్నకేశవులు, మొలకలపల్లి పరశురాం పాల్గొన్నారు.

'రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి'



పానగల్ : తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాల్యా నాయక్ పిలుపు నిచ్చారు. సోమవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో మార్చి 1,2,3న నిర్వహించనున్న మహాసభలకు సంబంధించిన గోడ పత్రికలు, కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమా వేశంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ పానగల్ మండలంలోని అన్ని గిరిజన తండాలతో పాటు తెలంగాణ పల్లె తండాలో మహాసభలకు సంబంధించిన పోస్టర్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజల్లకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా పోడు భూముల సమస్యలు, 10 శాతం రిజర్వేషన్, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాలు అమలు చేయాలని కోరారు.ప్రతి మండలంలో ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు. మిర్యాలగూడలో జరుగుతున్న తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభలకు వనపర్తి జిల్లా నుంచి గిరి జనులు పెద్దసంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ శాంతమ్మ గిరిజన సంఘాల నాయకులు ఏం బాబు నాయక్ చిట్టెమ్మ కిషన్ నాయక్ సీతమ్మ పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాపై చర్యలు : కలెక్టర్

వనపర్తి : అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం గుర్తించిన ఇసుకరీచుల నుంచి ఇసుకను రవాణా చేయాలని ఆదేశించారు. ఇసుక ట్రాక్టర్లు పరిమిత బిల్లులను పొంది ఇసుకను తరలించాలని సూచించారు. పెబ్బేరు మండలం రామమ్మ పేట, ఖిల్లాగణపురం మండలంలోని కమ్మలుద్దీన్ పూర్, అంతాయపల్లి గ్రామాలలో ఇసుక రీచ్ లు ఉన్నాయని తెలిపారు. మన ఊరు మనబడికి ప్రభుత్వ అవసరాలకు మాత్రమే ఇసుకను వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని ట్రాక్టర్లకు ట్రాకింగ్ ఏర్పాటు చేయాలని, చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నామని, ఇల్లీగల్ ఇసుక రవాణాను అరికడతారని తెలిపారు. ప్రతిఇసుక రీచ్ లో సీసీటీవీలో ఏర్పాటు చేయాలన్నారు. ఫిల్టర్ ఇసుక పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వెహికల్ లను బైండ్ ఓవర్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ పద్మావతి, డిఎస్పీ ఆనంద రెడ్డి, మైనింగ్ శాఖ ఏడి విజయ్ రామ రాజు, ఏవో రాజేందర్ గౌడ్, పి ఆర్ ఈ ఈ మల్లయ్య, యం. ఆర్.ఓ. లు తదితరులు పాల్గొన్నారు.

వీధికుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలి

పెబ్బేరు : వీధి కుక్కల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణ శ్రీసాయి అన్నారు. సోమవారం పెబ్బేరులోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ మధ్యకాలంలో హైదరాబాద్‌లో జరిగిన దుర్ఘటన దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు.. పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వీధికుక్కలు, పందులు, కోతుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, వాటి కాటుబారిన పడినప్పుడు తీసుకోవాల్సిన ప్రథమ చికిత్సలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 12 వ వార్డ్ కౌన్సిలర్ మేకల సుమతి ఎల్లయ్య యాదవ్, మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమ మహేశ్వర్ రెడ్డి, ఎంఈఓ జయరాములు పాల్గొన్నారు.

అర్జీలను పెండింగ్‌లో ఉంచొద్దు

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



వనపర్తి : ప్రజావాణిలో ప్రజలు అందించిన అర్జీలను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను పెండింగ్ లో ఉంచకుండ సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరణకు గురైన దరఖాస్తుల విషయమై సవివరమైన వివరణతో దరఖాస్తు దారులకు తెలపాలని సూచించారు. సోమవారం నిర్వహి ంచిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 62 దరఖాస్తులు రాగా, అందులో రెవెన్యూ, ఇతర శాఖలపై అర్జీలు అందాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో పద్మావతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భారత స్వాతంత్ర్య పోరాట యోధుడు ఆజాద్

- ప్రజా వాగ్గేయకారుడు రాజా రామ్ ప్రకాష్, వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు



వనపర్తి : భారత స్వాతంత్ర పోరాట యోధుడు ఆజాద్ అని ప్రజా వాగ్గేయకారుడు రాజా రామ్ ప్రకాష్,వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో టీజేఏసీ ఆధ్వర్యంలో చంద్రశేఖర్ ఆజాద్ 92వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. భారత స్వాతంత్ర పోరాట యోధుడు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ పండిత్ రామ్ ప్రసాద్ బిస్మిల్ ఠాకూర్ రోషన్ సింగ్ ప్రేమ్ కిషన్ ఖన్నా,అష్ఫాకుల్లా ఖాన్ల సహచరుడిగా భయమెరుగని ఉద్యమకారుల్లో చంద్రశేఖర్ ఆజాద్ ఒకరన్నారు. షహీద్ భగత్ సింగ్‌కు ముఖ్య అనుచరుడుగా హిందుస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ నిర్మాతగా భారతమాత మొదట సింధూర మై భారత చరిత్రకు ఎర్రసిరా గా మిగిలి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. నౌ జవాన్‌కి కిరణ మై నారు కీర్తి కిసాన్‌లకు గలమైనరు హిందుస్థాని కి హిమగిరి శిఖరం పైన సింగిడి అయ్యారన్నారు. శత్రువు చేత కాక తనను తాను ఆత్మహత్య చేసుకున్న అమరవీరుడుగా భారత ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు చంద్రశేఖర్ ఆజాద్ అని కొనియాడారు. భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాలని, అందుకోసం ఈ దేశం నుంచి బ్రిటిష్ వాళ్లను తరిమివేయాలని కంకణం కట్టుకున్న టువంటి వీర పోరాట యోధుడు చద్రశేఖర్ ఆజాద్ అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తన పేరు ఆజాద్ అని, తండ్రి పేరు స్వాతంత్రం అని, తన ఇల్లు జైలు అని సమాధానం చెప్పిన వీరుడన్నారు. 1928 సెప్టెంబర్ లో భగత్ సింగ్ సుఖదేవ్ మొదలగు వారితో కలిసి హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ అనే సంస్థను స్థాపించాడన్నారు. 'నా చావు నా చేతుల్లోనే ఉంది శత్రువుల చేతిలో చావను' అంటూ చిన్న నాడు చేసిన శపథం నిజం చేస్తూ పిస్తోలు తన కణతకు గురిపెట్టి పేల్చుకున్నాడని చెప్పారు. ఆజాద్ పోరాడిన తీరు భారతదేశ విప్లవ చరిత్రకు వన్నె తెచ్చిన ఘటన భారతీయ యువత ముందు నిలిచిన మహోన్నత ఉద్యమం అజాద్ పోరాడిన తీరు భారతదేశ చరిత్రలో మైలురాయిగా నిలిచిపో యిందన్నారు. ఆజాద్ యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజా చారి, కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, కళాకారుడు నందిమల్ల డప్పు నాగరాజు, వైయస్సార్ టీ.పీ రాష్ట్ర నాయకుడు కోనేటి వెంక టేశ్వర్లు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజ నేయులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజనగరం రాజేష్, ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకుడు వెంకటయ్య, డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి చిన్నరాములు, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు పరమేశ్వర చారి, సత్యం చారి, గౌడ సంఘం జిల్లా నాయకుడు నిదర్శనం గౌడ్ తది తరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



వనపర్తి : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం ఘనపూర్‌లో హైస్కూలు ఆవరణలో అంగన్వాడీ టీచర్ల సమావేశం సావిత్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు బీ. కవితతో కలిసి ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 1, 2, 3 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని 20 డిమాండ్ల సాధన కోసం నిర్వహించనున్న సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మార్చి 1న వనపర్తి సీడీపీఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టనున్నామని, మార్చి 2, 3 తేదీలలో వంటావార్పు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు సెంటర్లు బంద్ చేసి రావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అక్కడ పెద్ద ఎత్తున ధర్నా చేపట్టాలని, ఈ ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలన్నారు. అంగన్వాడీలకు కేంద్ర ప్రభుత్వం 2018 అక్టోబర్ నుంచి పెంచిన టీచర్ 1500 /-, హెల్పర్ కు 1250/-, రూపాయలు ఏరియర్స్ తో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఘనపూర్ సెక్టార్ లీడర్లు అరుణ, కవిత, సరోజ, సునీత , ఇందిరా పాల్గొన్నారు.

భవన నిర్మాణ రంగంపై దృష్టి సారించండి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్



కొత్తకోట : భవన నిర్మాణ రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆ దిశగా రాష్ట్ర నాయకత్వం సలహా సూచన మేరకు పని చేస్తామని సీఐటీయూ , భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ అన్నారు. సోమవారం భవన నిర్మాణ కార్మికుల రాష్ట్రస్థాయి హైదరాబాద్ నిర్మాణ వర్క్ షాప్‌లో పాల్గొని మాట్లాడారు. సీఐటీయూ నాలుగో మహాసభ డిసెంబర్ 21 నుంచి 23 వరకు సిద్దిపేటలో జరిగాయని మహాసభ నిర్ణయం మేరకు అసంఘటిత రంగంలో ప్రధానమైన 25 లక్షల మంది భవన నిర్మాణ రంగంపై కేంద్రీకరించాలని వర్క్ షాప్‌లో తెలిపారు.మార్చి 1 నుంచి 10 వరకు కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు పోరాటం చేయాలని కరపత్రాలు వేసి పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. మార్చి 5న పెద్దమందడి మండల కేంద్రంలో భవన నిర్మాణ నూతన కమిటీని ఏర్పాటు చేయాలని మార్చి 2న భవన నిర్మాణ కార్మిక సంఘం ఆఫీస్ బేరర్స్ సమావేశం వనపర్తిలో చేపట్టాలని, మార్చి చివరినాటికి సభ్యత్వాన్ని పూర్తి చేయాలని చర్చించారు. వెల్ఫేర్ బోర్డులో పెండింగ్లో ఉన్న 1200 క్లైమ్ ను వెంటనే అమలు కొరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 10న కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. జూన్ , జూలై నెలలో రెండ్రోజులపాటు జిల్లా క్లాసులు నిర్వహి ంచాలని మేడే వారోత్సవాల సందర్భంగా ఆటలు పాటలు సంస్కృతి కార్యక్రమాలు చేపట్టాలని నివేదిక ద్వారా కార్యక్రమాలను వనపర్తి జిల్లాలో నిర్వహిస్తామని చెప్పారు.

రెండు లక్షలు రుణమాఫీ చేస్తాం

- జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి



కొత్తకోట : కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొత్తకోట మండలం పామపురంలో పెద్ద ఎత్తున (గడప, గడపకు కాంగ్రెస్.) హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ మహిళలకు రూ. 5వందలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇస్తామని చెప్పి పామాపురం గ్రామానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వకుండా ప్రజలను నిలువునా మోసం చేశారని అన్నారు. అంతకుముందు ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, కాంగ్రెస్ పార్టీ ప్రణాళికను, రాహుల్ గాంధీ సందేశాన్ని గడపగడపకు చేరవేసే ఉద్దేశంతో తలపెట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర లో భాగంగా గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ప్రజల కష్ట, సుఖాలను తెలుసుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ గ్రామంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొండ ప్రశాంత్ రెడ్డి, టీపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లెపగు ప్రశాంత్, టీపీసీసీ మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ సాదిక్, మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ జగదీశ్వర్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు బోయేజ్, పీ. కృష్ణ రెడ్డి, కొత్తకోట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, బీచుపల్లి, కొత్తకోట మాజీ సర్పంచ్ పీ. మెస్త్రీ శ్రీనివాస్, అడ్డాకుల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగిరెడ్డి, కొత్తకోట కౌన్సిలర్ చీర్ల నాగన్న, దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల కాంగ్రెస్ మండల నాయకులు రాఘవేందర్ రెడ్డి, పామాపురం ఉపసర్పంచ్ రామచంద్రయ్య, సీనియర్ నాయకులు గొల్ల బాబాన్న, అప్పరాల మాసన్న, సాయన్న గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ బాలరాజ్, గుంత రమణ, యాదగిరి, జేసీబీ రాములు, సలీమ్ ఖాన్, ఎంపీటీసీ సురేందర్ రెడ్డి, కేశవులు, సర్పంచ్ శేఖర్ రెడ్డి, శివ రాములు, గౌతమ్ రెడ్డి, కొత్తకోట మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు, పామాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి



వనపర్తి : జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు వినతి పత్రం అందజేశారు. సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో విన్నవించారు. వనపర్తి జిల్లాలో ప్రభుత్వ ఖాళీ జాగాలలో అర్హులైన పేదలు గుడిసెలు నిర్మించుకొని నివాసముంటున్న వారందరికీ జీఓ నెంబర్ 58 ప్రకారంగా ఇంటి స్థలాల పట్టా సర్టిఫికెట్‌లు ఇవ్వాలని కోరారు. అమర చింత మండల కేంద్రంలో పట్టాలుండి గత 5 నెలల నుంచి గుడిసె లేసుకొని నివా సముంటున్న పేదలకు పట్టా సర్టిఫికెట్ ప్రకారంగా మోఖా చూపించాలని కోరారు. అంజనగిరి గ్రామంలో పేద దళిత కుటుంబాలు ఇంటి స్థలాలు లేక ఒకఇంటిలో మూడు కుటు ంబాలు నివసం ఉంటూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పేదలకు ప్రభుత్వ స్థలం ఉన్న ఈ గ్రామంలో పేదలకు ఇండ్ల స్థలాలు చూయించి పట్టాలివ్వాలని కోరారు. వనపర్తి జిల్లాలో గతంలో పేదల ఇంటి స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసి, పేదలకు పంపిణీ చేయకుండా నేటికి ఖాళీగా ఉన్న స్థలాలను ఆయా గ్రామాల్లో అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. పేదలు ప్రభుత్వ ఖాళీ స్థలాలలో గుడిసెలు వేసుకొని లేక పెంకుటింట్లో నివాసం ఉంటున్న వారు 58 జీవో కింద ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న 168 మందికి కూడా పట్టా సర్టిఫికెట్ లు ఇవ్వాలని కలెక్టర్కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, ఆర్. మౌలాలి, యు.రాజు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'కంటి వైద్య శిబిరం విజయవంతం'

పెద్దమందడి :మండలంలోని దొడగుంటపల్లిలో గత ఏడు రోజులుగా కంటి వైద్య శిబిరం విజయవంతమైందని సర్పంచ్ వరలక్ష్మి పేర్కొన్నారు. గ్రామంలో చేపట్టిన కంటి వైద్య శిబిరం సోమవారంతో ముగిసింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలోని కంటి వైద్య శిబిరానికి అన్నీ ఏర్పాట్లు పూర్తిచేసి ఇంటింటికీ తిరిగి కంటి వైద్య శిబిరానికి వచ్చి పరీక్షలు చేసుకోవాలని చెప్పడం జరిగిందని అన్నారు. కంటి వైద్య అధికారి డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ కంటి వైద్య శిబిరంలో 960 మంది కంటి పరీక్షలు చేసుకున్నట్లు తెలిపారు.120 మందికి కండ్లద్దాలు, 85 మందిని ఆపరేషన్లకు రెఫర్ చేసినట్లు తెలిపారు. 80 మందికి కళ్లద్దాలు ఆర్డర్ చేసినట్లు వివరించారు. కంటి వైద్య శిబిరానికి సహకరించిన స్థానిక సర్పంచు, గ్రామస్తులు, వైద్య సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎం నాగసుధ, ఆశా వర్కర్లు పద్మ, భారతి, అంగన్‌వాడీ టీచర్ కృష్ణవేణి పాల్గొన్నారు.

యాత్రికులకు సన్మానం



కొత్తకోట : కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రం15వ వార్డుకు చెందిన డ్రైవర్ ఈసా దంపతులు పవిత్ర ఉమ్రా యాత్రలో భాగంగా పవిత్ర మక్కా.. మదీనా యాత్రలకు సోమవారం బయలుదేరుతున్న సందర్భంలో మున్సిపల్ కౌన్సిలర్ ఖాజా మైనోద్దీన్ నివాసంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని శాలువా, పూలమాలలతో సన్మానించి, పవిత్ర మక్కా మదీనాకు సంబంధించినయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొండారెడ్డి, ఓల్లుమన్ తిరుపతయ్య,కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్, మాజీ వార్డు సభ్యులు సుభాష్, బీఆర్ఎస్ ఉద్యమ నేత చాంద్ పాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి తాహెర్ బాబా, రిటైర్డు ఏఎస్సై సిరా జోద్దీన్, ఐటీఐ కార్యదర్శి ఎండీ మజీద్, పట్టణ మైనారిటీ ఉపాధ్యక్షులు ఎం డీ తాజీత్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండీ షకీల్,15వ వార్డు ప్రచార కార్య దర్శి ఎండీ నసీర్, ఎలక్ట్రిషన్ గయాస్, వడ్డేవాట , మీ సేవా కంప్యూటర్ ఆపరేటర్ సాజన్ తదితరులు పాల్గొని ఉమ్రా యాత్రికులు డ్రైవర్ ఈసా దంపతులను శాలువా ,పూలమాలలతో సన్మానించి అభినందించారు.

పిన్నెంచెర్లలో నట్టల నివారణ



ఆత్మకూర్ : మండలంలోని పిన్నించర్ల గ్రామంలో సోమవారం మండల పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ కే. శ్రీనివాసులు ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నటల నివారణ మందుల పంపిణీ కార్యక్ర మం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ కే రమేష్, జీవీఓ నిర్మల , బీఏ లు మహిముద్ , గొర్రెల, మేకల పెంపకం దారులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

కొత్తకోట : మదనపురం మార్కెట్ కమిటీ చైర్మన్ ముళ్లమల్ల శ్రావణ్ కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నాయకులు మంగళవారం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గుంత మౌనిక మల్లేష్, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, నాటవెల్లి సర్పంచ్ ఎద్దుల లావణ్య నాగేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాగ్య లక్ష్మి కృష్ణయ్య, జిల్లా నాయకులు శ్రీను జి,రాజ్ కుమార్, వినోద్ సాగర్,పట్టణ ప్రధాన కార్యదర్శి బీ. వికాస్, పట్టణ సంయుక్త కార్యదర్శి బీ మహేష్, యూత్‌పట్టణ అధ్యక్షుడు రాజకుమార్, యూత్ ప్రధాన కార్యదర్శి రవి కుమార్,అమర్, శకిల్, వినోద్, అనిల్, కార్తిక్, నవీన్, సమీర్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
మంగళవారం 28 ఫిబ్రవరి 2023



చెంచు పెంటలో పూరి గుడిసే దగ్ధం

- దాదాపు లక్షా 80 వేల ఆస్తి నష్టం



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో గల రాంపూర్ చెంచు పెంటలో ఆదివారం అర్ధరాత్రి పూరిగుడిసెలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పూరి గుడిసె పూర్తిగా దగ్ధమైంది. స్థానికుల వివరాల ప్రకారం.. రాంపూర్ పెంటకు చెందిన చిగుర్ల పెద్ద బయన్న గుడిసెలో అర్ధరాత్రి సుమారు 1:30 గంటల సమయంలో అకస్మాత్తుగా చెలరేగిన మంటలతో గుడిసె పూర్తిగా దగ్ధమైనట్లు బాధితులు తెలిపారు. సుమారు ఒక లక్షా80 రూపాయల మేర ఆస్తి నష్టం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మైనర్ బాలికపై యువకుడు అత్యాచారయత్నం

నవతెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి మునిసిపాలిటీ పరిధిలో ఆరేళ్ల మైనర్ బాలికపై 17 ఏళ్ల యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడి లైంగిక దాడి చేశాడు. ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లోకి చొరబడి బాలికపై అత్యాచారయత్నం చేయడంతో బాలిక కేకలు వేసింది బాధితుడు పరారయ్యారు. ఈ సంఘటన కల్వకుర్తిలో కలకలం రేపింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు స్థానిక ఎస్సై రమేష్ యాదవ్ తెలిపారు.

గిరిజన రాష్ట్ర మహాసభలను జయప్రదం చేద్దాం

నవతెలంగణ - కొల్లాపూర్

గిరిజన రాష్ట్ర మహాసభలను జయప్రదం చేద్దామని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ గిరిజన లకు పిలుపునిచ్చారు. సోమవారం కొల్లాపూర్ తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజూ మిర్యాలగూడలో జరిగే తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని.తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ మండల ఉపాధ్యక్షులు ఏం భాష నాయక్ ఆర్డీవో కార్యాలయం వారంలో గిరిజనులతో రాష్ట్ర పోస్టరును విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ గిరిజన సంఘం నిరంతరం పనిచేస్తూ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నదని ఈ నైపథ్యంలో రాష్ట్ర మూడో మహాసభలు 20 23 మార్చి ఒకటి రెండు మూడు తేదీలలో నల్గొండ జిల్లా మిర్యాలగూడలో జరుగుతున్నాయి ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుండి ఎన్నిక చేయబడిన వెయ్యి మంది ప్రతినిధులతో వివిధ రంగాల్లో కృషి చేస్తున్న మేధావులు ఉద్యమకారులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాలవత్ చంద్రు నాయక్ సుభాష్ నాయక్, రవి నాయక్ ,శ్రీకాంత్ నాయక్ నాని నాయక్, బన్నీ నాయక్ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-తెలకపల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మంద స్రవంతి సుఖ జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బండపల్లి గ్రామంలో కంటి వెలుగు వైద్య కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్రవంతి సుఖ జీవన్ రెడ్డి తో పాటు, సింగిల్ విండో డైరెక్టర్ వి. రాజ మహేందర్ రెడ్డి మాజీ సర్పంచులు మందా పర్వత్ రెడ్డి, డాక్టర్లు ,కంటి వెలుగు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పన కోసం మౌఖిక పరీక్షలు

నవతెలంగణ - పెంట్లవెల్లి

మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ముస్లిం మైనారిటీ నిరోద్యగులకు ఉపాధి కల్పన కోసం మౌఖిక పరీక్షలు ఎంపీడీఓ రామయ్య,యూనియన్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల కార్పెషన్ ద్వార ఉపాధి పొందేందుకు మండలంలో వివిధ గ్రామాల నుంచి ముస్లిం మైనార్టీ నిరుద్యోగులు ఉపాధి కల్పన కోసం దరఖాస్తు చేసుకున్నారు. పెంట్లవెల్లి 77 మంది, జటప్రోలు 82 మంది, గోపులాపూర్ 03, కొండూరు 7, మల్లేశ్వరం 2 చొప్పున మండల మొత్తంలో 171 దరఖాస్తులు వచ్చాయని వారు తెలిపారు. మండల మొత్తం ఒక యూనిట్ లక్ష రూపాయలు మాత్రమే కార్పోరేషన్ నుంచి నిధులు విడుదల అయ్యాయని వారు తెలిపారు, ఈ మౌఖిక పరీక్షల ధ్రువ పాత్రల పరిశీలించమని అర్హులకు సెలక్షన్ కోసం జిల్లా మైనారిటీ కార్పొరేషన్ కు పంపిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ భారత్ కుమార్, ఉపాధి కల్పన కోసం దరఖాస్తు చేసుకున్న నిరోద్యగులు పాల్గొన్నారు.

2016 వికలాంగుల రక్షణ చట్టం అమలు చేయాలి

నవ తెలంగాణ - కందనూలు

జిల్లాలో 2016 వికలాంగుల రక్షణ చట్టం అమలు చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కోట్ల గౌతమ్ అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంఘంకు వికలాంగుల శాఖ కార్యాలయాన్ని కింది అంతస్తులో కేటాయించాలని కోరుతూ జిల్లా సంయుక్త కలెక్టర్ మోతిలాల్ కు వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన సంయుక్త కలెక్టర్ మోతిలాల్ 2016 వికలాంగుల రక్షణ చట్టం జిల్లా వ్యాప్తంగా అమలు చేయాలని జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లు, డీఎస్పీలు, ఎస్పికి వికలాంగుల శాఖ తరపున లేఖ రాయాలని వికలాంగుల శాఖ అధికారులను ఆదేశించారు. చట్టం అమలు తీరును తెలియజేస్తూ తమకు నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. కొత్తగా ప్రారంభించబోయే కలెక్టర్ కార్యాలయంలో వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాన్ని గ్రౌండ్ ఫ్లోర్ లో కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

శాసన మండలికి పూర్వ వైభవం తీసుకురండి

నవతెలంగాణ - కందనూలు

శాసనమండలిలో ఆనాటి ఎస్టీయు ఎమ్మెల్సీల ప్రతిఫలంగా అనుభవిస్తున్న పిఆర్సి ,డిఏలు అనుభవిస్తూ చివరకు నెల జీతం 1న రాకున్నా డీఏలు రాకున్నా మెడికల్ బిల్లులు రాకున్నా జిపిఎఫ్ లోన్లు రాకున్నా 317 బాధితులను పట్టించుకోకుండా మళ్ళీ ఓట్ల బరిలోకి దిగుతున్న నాయకులకు బుద్ధి చెప్పి ప్రశ్నించే గొంతుకను గెలిపించాలని ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం పర్వత రెడ్డి మరియు ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ భుజంగరావు అన్నారు. ఉపాధ్యాయుల విద్యారంగా సమస్యలకు ఎప్పటికప్పుడు స్పందిస్తూ ధర్నాలు డీఎస్సీ ముట్టడి చేస్తున్న ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీలు గళం విప్పడం లేదని అలాంటి గళం విప్పే వ్యక్తి శ్రీ భుజంగ రావు గారని ఎస్టియు బలపరిచిన అభ్యర్థి భుజంగరావు గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించలని నాగర్ కర్నూల్ జిల్లాలోని నాగర్ కర్నూల్ మండలం వివిధ పాఠశాలల్లో పర్యటించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి రాష్ట్రా అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్ ఈశ్వరయ్య రాష్ట్ర కార్యదర్శి కే రమేష్ నాగర్ కర్నూల్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ మధుసూదన్ రెడ్డి, కే సురేష్ బాబు, బిజినపల్లి మండల అధ్యక్షులు పి బాలస్వామి, జిల్లా నాయకులు వెంకటస్వామి ,తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల స్వచ్ఛతకు పాటుపడాలి : ఎంపీపీ

నవతెలంగాణ- తెలకపల్లి

ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల స్వచ్ఛత అభివృద్ధికి పాటుపడాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. సోమవారం మండల పరిధిలోని దాసుపల్లి గ్రామంలోని రైతు వేదికలో స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ ఫేస్2 లో మూడు రోజుల శిక్షణా కార్యక్రమం టీఓటి శిక్షకులు ఎస్‌బిఎం నాగర్ కర్నూల్ జిల్లా కోఆర్డినేటర్ ఉషన్న, డిఎల్‌పి ఓ రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాల సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లకు, వివో ఏ లకు 3 రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూఎస్‌బిఎం గ్రామీణంలో భాగంగా గ్రామాలలో చేయవలసిన స్వచ్ఛతా ప్రణాళిక కార్యక్రమాలను మొదట వివరించారు. ఈ మూడు రోజుల శిక్షణ సద్వినియం చేసుకొని గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధు తో పాటు నాగర్ కర్నూల్ జిల్లా ఎస్‌బిఎం కోఆర్డినేటర్ ఉషన్న, డి ఎల్ పి ఓ రామ్మోహన్రావు, ఎంపీడీవో చెన్నమ్మ, ఎంపీ ఓ వెంకట్, ఏపీఎం రాములు, ఎస్‌ఓటి నిరంజన్, ఏటీఎం ఫరూక్, సంబంధిత అధికారులు, గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

కోడేరు ఎస్సై నరసింహారెడ్డిని సస్పెండ్ చేయాలని వినతి



నవతెలంగాణ- కల్వకుర్తి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ పట్ల దురుసుగా వ్యవహరించి అవమానపరిచిన కోడేరు ఎస్సై నరేందర్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం కల్వకుర్తి ఆర్డీఓ రాజేష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ప్రతినిత్యం ప్రజల పక్షాన పోరాటమే కాకుండా ఓ కేసు విషయంలో పోలీస్ స్టేషన్ కు వెళితే ఎస్సై కనీసం మర్యాద ఇవ్వకుండా అవమానపరిచారని ఆయన అన్నారు. ఎస్సై పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, శివ రాములు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

- ఆరోగ్యంతోనే విద్య
- మహిళా అభివృద్ధే ప్రధాన లక్ష్యం
- ఆరోగ్య కేంద్రాలు తనిఖీలు
- అద్దె భవనంలో అంగన్వాడీ సెంటర్లు



నవతెలంగాణ- తాడూర్

తాడూరు మండల వ్యాప్తంగా మొత్తం అంగన్వాడీ కేంద్రాలు 39 మినీ అంగన్వాడి కేంద్ర 1 ఉన్నాయి సొంత భవనాలు 28 అద్దె భవనాలు 3 ఉచిత భవనాలు 9 మండల వ్యాప్తంగా కొనసాగుతున్నాయి మొత్తం మండల వ్యాప్తంగా జనాభా 39,259 ఉండగా గర్భవతులు 254 బాలింతలు 310 ఉన్నారు. గర్భవతులు బాలింతలకు ఆరోగ్యలక్ష్మి ద్వారా ఒక పూట సంపూర్ణ భోజనం రోజు ఒక గుడ్డు (150 గ్రాముల పప్పు 30 గ్రాముల నూనె 200 పాలు) ప్రతిరోజు ఇవ్వడం జరుగుతుంది. ఐసీడీసీఎ సూపర్వైజర్ వనజ తెలిపారు. అదేవిధంగా ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలు మొత్తం 115 మూడు సంవత్సరాలు ఐదు సంవత్సరాల పిల్లలు 814 ఉన్నారు. ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు బాలమృతం నెలకు ఒక ప్యాకెట్ 2.5 కేజీస్ 16 గుడ్లు నెలకు ఇస్తున్నారు. ఏఎన్ఎంల ద్వారా ఆరోగ్య తనిఖీలు బరువులు తీయడం మొదలైనవి ప్రతినెల నిర్వహిస్తున్నామని తెలిపారు.పిల్లలకు రోగ నిరోధక టీకాలు ఇస్తామని ఐసీడీసీ మండల్ సూపర్‌వైజర్ వనజ తెలిపారు.

చాట్ ద్వారా బొమ్మల ద్వారా కథలు చెప్పడం



పిల్లలను ప్రతిరోజు అంగన్వాడీ సెంటర్ కు తీసుకొని వచ్చి పూర్వ ప్రాథమిక విద్యను అందించడం. వివిధ చాట్ ద్వారా బొమ్మల ద్వారా కథలు చెప్పడం అర్థమయ్యే విధంగా సైగలధార చూపించడం జరుగుతుంది. పిల్లలు వచ్చిరాని మాటలతో పదాలను పలుకుతుంటే వింటుంటే చాలా సంతోషం ఆశ్చర్యం కలుగుతుంది

శాంతమ్మ, అంగన్వాడీ టీచర్

అంగన్వాడీ సెంటర్‌లో ఆహారం రుచికరంగా..



నేను ప్రతిరోజు అంగన్వాడీ సెంటర్ కి వెళ్లి అంగన్వాడీ సెంటర్‌లో ఇచ్చిన ఆహారాన్ని అక్కడే భుజిస్తాను. చాలా రుచికరంగా ఉంటాయి. పేదరికంలో ఉన్నవారికి సరైన తిండి లేని వారికి ఇచ్చే భోజనం మరియు గుడ్డు తినడం వలన మేము ఆరోగ్యంగా బలంగా ఉంటారు.

నందిని,

మహిళా అభివృద్ధి ప్రధాన లక్ష్యం మహిళ అభివృద్ధి ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది. అందులో భాగంగానే ఐసీడీఎసీ ద్వారా మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి అనేక సౌకర్యాలను సక్రమంగా అందిస్తున్నది. మహిళలను శిశువులను దృఢంగా అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న ప్రాజెక్టు ఐసీడీఎస్.

గర్భిణీ స్త్రీలకు బరువులు చూస్తాం



తాడూరు గ్రామంలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్నాను ప్రతి అంగన్వాడి సెంటర్లను సబ్ సెంటర్ కు వచ్చిన గర్భిణీ స్త్రీలకు టీకాలు వేసి, బరువులు చూస్తాం. ప్రతినెల ఆశ వర్కర్ల ద్వారా నిర్వహిస్తున్నాం.

రాజేశ్వరి, ఏఎన్ఎం

అంగన్వాడీ సెంటర్లు బాగానడుస్తున్నాయి

అంగన్వాడీ సెంటర్ మండల వ్యాప్తంగా బాగానడుస్తున్నాయిజ ప్రస్తుతం నేను ఈ మండలానికి వచ్చి నాలుగు నెలలు అవుతుంది. అయినప్పటికీ మండలంలోని నెలకు దాదాపు అన్ని అంగన్వాడీ సెంటర్లను పరిశీలించాను. ప్రజా ప్రతినిధులు పిల్లల తల్లిదండ్రులు ఇంకా ప్రోత్సాహం చాలా అవసరం పిల్లలను బడికి పంపించే ప్రత్యేక శ్రద్ధ తల్లిదండ్రులు తీసుకోవాలి. పొలమూరు గుట్టలపల్లి సెంటర్లల్లో ఆయాలు లేక ఇబ్బందులను ఎదుర్కొన్న అదేవిధంగా కొన్ని గ్రామాలలో అంగన్వాడి సెంటర్ అద్దె భవనంలో ఉచిత భవనాలు కొనసాగుతున్నాయని సొంత భవనాలను నిర్మించాలి.

వనిజ, అంగన్వాడీ సూపర్వైజర్

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- ప్రజావాణికి 52 దరఖాస్తులు
- కలెక్టర్ పి.ఉదయ్ కుమార్



నవతెలంగాణ- కందనూలు

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ శాఖల సమస్యల పరిష్కారం పై వచ్చిన 52 ఫిర్యాదులను కలెక్టర్ ఉదయ్ కుమార్ స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలపై ధరణిలో నమోదు చేసుకున్న సమస్యల పరిష్కారంకై వచ్చిన 60 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ అప్పటికప్పుడే దరఖాస్తుదారుని ముందరే కంప్యూటర్లో నేరుగా పరిష్కరించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మోతిలాల్, డీఆర్డిఏ పీడీ నర్సింగరావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 05 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ కె మనోహర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ అధికారులకు ఆదేశించారు.

పేదలకు వ్యతిరేకమైన కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకించండి : సీపీఐ(ఎం)



కందనూలులో..

నవతెలంగాణ- కందనూలు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రవేశపెట్టిన 41,87.231 కోట్ల బడ్జెట్ ఏమాత్రం పేదలకు ఉపయోగపడే బడ్జెట్ గా లేదని ఈ బడ్జెట్ వెంటనే సవరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భారీ బడ్జెట్ ఏమాత్రం పేదలకు మేలు చేయకపోగా సంపన్నులకు మేలు చేసే విధంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి నిధుల కొరత అదేవిధంగా వ్యవసాయరంగానికి నిధుల కొరత పారిశ్రామిక రంగానికి ఆహార సబ్సిడీలకు నిధుల కొరత విద్యా రంగానికి ఏమాత్రం మేలు చేయకపోగా పేదలవాడే రోజువారి నిత్యావసర వస్తువుల పైన పెనుబారాలు మోపి ప్రజలను తీవ్రమైన ఇబ్బందుల గురి చేసే విధంగా ఉందని ఈ బడ్జెట్ ను వెంటనే సవరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు ఎం శ్రీనివాసులు ,నాయకులు పొదిల రామయ్య, వెంకటేష్, చంద్రమౌళి, నవీన్ ,పాషా బంగారయ్య, లక్ష్మయ్య, సుధాకర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో స్థానిక గ్రంథాలయం దగ్గం సీపీఐ(ఎం) జాతీయ కమిటీ పిలుపు లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా సీపీఎం మండల కమిటీ అధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు డి ఈశ్వర్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం మొన్న ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ పేదలకు అనుకూలంగా లేకుండా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్నటువంటి బడ్జెట్ ఉందన్నారు.బీజేపీ అధికారంలోకి వస్తే నల్లధనం తెస్తానని పేద ప్రజల అకౌంట్లో జమ చేస్తానని నిరుద్యోగులకు కోటి ఉద్యోగాలు ఇస్తామని నమ్మపలికి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు పేదలకు మొండి చేయి చూపిందని ఆయన కేంద్ర ప్రభుత్వం విమర్శించారు.ఎక్కడ పేదలకు అమలు చేసినటువంటి దాఖలు లేవని మండిపడ్డారు. నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని రైతులకు స్వామి నాథన్ కమిషన్ సిఫారసుల అమలు చేయాలని, కనీసం మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కురుమయ్య, హనుమంతు,



పెంట్లవెల్లిలో..



వంగూరులో..

శ్రీనివాసులు, గోపాల్ లక్ష్మయ్య, విష్ణు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : కేంద్ర బడ్జెట్ లో విద్యా వైద్యం రైతు కార్మిక ఉపాధి లో అధిక బడ్జెట్ కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు అన్నారు. సోమవారం వంగూరు మండలం తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ రాజనాయక్ కు సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో సరిపోను నిధులు కేటాయించకుండా పేదలను ఇబ్బందులు పెట్టాలని ఉద్దేశంతో , చేరవలసిన వారికి చేరకుండా నిర్వీర్యం చేయటంలో ఆంతర్యం ఏంటంటే వారు ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఆదాన్ని అంబానీలకు దేశ సంపాదనను దోచిపెట్టడంలో ముందు ఉన్నదని వారు ఆరోపించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నలు వెన్నెముక లాంటి వారు అని పగడ్బాలు పలికి వారి పొట్ట కొట్టడం సరైన పద్ధతి కాదని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి పుల్లయ్య వెంకటయ్య లక్ష్మయ్య ఉన్నారు.

కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలి



నవతెలంగాణ - కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అతి తక్కువ వేతనంతో పని చేస్తున్న ఐకెపి వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26,000 అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రధాన డిమాండ్లతో మార్చి 16 17 18 తేదీలలో నిలవధిక సమ్మె నిర్వహిస్తున్నామని ఈ సమ్మెకు సంబంధించిన సమ్మె నోటీసును డి ఆర్ డి ఓపిడికి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా ఐకెపి వివోఏ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న కార్మికులు ఎవరైనా ఉన్నారంటే అది కేవలం ఐకెపి వివోఏలని ఆయన అన్నారు. 10 లక్షల సాధారణ బీమా ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని సెర్ప్ నుంచి ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు సుమతి, సహాయ కార్యదర్శి వెంకటస్వామి, జిల్లా నాయకులు రామస్వామి, కృష్ణవేణి, సుగుణ అనిత ,ఆంజనేయులు ,తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభతో విజ్ఞానపరమైన సైన్స్ నూతన ఆవిష్కరణ

నవతెలంగాణ- కందనూలు

విద్యార్థులు తరగతి గదిలో ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకుని, స్వీయ ఆలోచనా ప్రతిభతో విజ్ఞానపరమైన సైన్స్ నూతన ఆవిష్కరణలకు అంకురార్పణ చేయాలని డిఇఓ డాక్టర్ గోవిందరాజులు అన్నారు.జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం నాగర్ కర్నూల్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతుల ప్రధాన కార్యక్రమానికి డిఈవో ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల అలంకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.సర్ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న 'రామన్ ఎఫెక్ట్ ' ఆవిష్కరించిన సందర్భంగా అదే రోజును భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని విద్యార్థులకు వివరించారు. నాగర్ కర్నూల్ జిల్లా నుండి రాష్ట్ర జాతీయస్థాయిలో సైన్స్ పై సత్తా చాటుతున్న విద్యార్థులకు తోడ్పాటు అందించిన జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులకు డిఈవో ప్రత్యేక అభినందనలు తెలిపారు. మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని అన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు.

అనంతరం నేషనల్ సైన్స్ డే -202జిల్లాస్థాయి సైన్స్ ప్రతిభ పరీక్ష ఫలితాల ఆధారంగా ప్రథమ ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటూ ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ....ఈనెల 21న మండల స్థాయిలో నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 215 మంది విద్యార్థులకు నేడు జిల్లా స్థాయిలో సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించి విద్యార్థుల్లో ఉన్న సైన్స్ ప్రతిభ పాఠవాల్ని వెలికితీస్తున్నట్లు ఆయన వివరించారు.జిల్లా నుండి రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జిల్లా విద్యార్థులు పలు సందర్భాల్లో ప్రతిభను చాటినట్లు ఈ సందర్భంగా డిఎస్ఓ వివరించారు.అందుకు కృషి చేసిన సైన్సు ఉపాధ్యాయులు విద్యార్థులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు నాగరాజ్, నల్లమల్ల బయోసైన్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు వెంకటయ్య, శేఖర్ గౌడ్, ఫిజికల్ సైన్స్ టీచర్ శైలజ, సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో 4 పతకాలు సాధించిన విద్యార్థినులు

నవ తెలంగాణ- కందనూలు

ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన నాలుగవ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియనియన్ షిప్ పోటీల్లో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు చక్కటి ప్రతిభ కనబరిచారు. కటాస్ విభాగంలో రెండు బంగారు, రెండు వెండి, రెండు రజత పతకాలు సాధించినట్లు కోచ్ వాజిద్ అలీ తెలిపారు. శ్రావణి, యామిని బంగారు పతకాలు, అనూ, ప్రియాంక వెండి పతకాలు, సౌమ్య, పావని రజత పతకాలు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మొహమ్మద్ సిద్దిఖ్ హుస్సేన్, ఉపాధ్యాయులు ఖాజా సలీం, వెంకటరెడ్డి, బాలరాజ్, కొండారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ సయ్యద్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప ఉత్సవాలు

కల్వకుర్తి : కల్వకుర్తి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో సోమవారం ఎంతో వైభవంగా ప్రారంభమైన బీరప్ప ఉత్సవాలలో పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొని బీరప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం నిర్వాహకులు నాయకులను సన్మానించారు. బీరప్ప దేవాలయం అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

కందనూలు : నాగర్ కర్నూల్ డిపో పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలకు మరియు ప్రజాప్రతినిధులకు మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించనున్నట్టు నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ బి. ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలు నెంబర్ 9959226288ను సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ

తాడూర్ : దాతల సహకారంతో 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ సోమవారం క్లాస్మేట్ క్లబ్ తాడూరు మండల శాఖ ఆధ్వర్యంలో జడ్పీ హెచ్ఎస్ సిరసవాడ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్లు సిరసవాడ గ్రామానికి చెందిన దాత వాస సదానందం సహకారంతో పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ విద్యార్థులు దాతలు ఇచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకుని, బాగా చదివి మన జిల్లా కలెక్టర్ ఆదేశించిన విధంగా గోల్డ్ మెడల్ సాధించాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు పలు సూచనలు చేశారు. అదేవిధంగా క్లబ్ వ్యవస్థాపకులు వాస రాఘవేందర్‌కి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.

సీజనల్ వైరస్ తోనే జీవాలకు రోగాలు

తెలకపల్లి : సీజనల్ వైరస్ తోనే గొర్రెలకు, మేకలకు రోగాలు వస్తాయని వైరస్ వ్యాప్తి చెందకుండా గొర్రెల కాపరులు యజమానులు జీవాలకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ మందులు విధిగా వేయించుకోవాలని నాగర్ కర్నూలు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జీ వి రమేష్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఎంపీటీసీ విజయలక్ష్మి తో కలిసి గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలోని గొర్రెల మేకల యజమానులు నట్టల నివారణ మందులు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలకపల్లి ఎంపిటిసి ఏ విజయలక్ష్మి తో పాటు పశు వైద్య మండల అధికారి డాక్టర్ నాగరాజ్ యాదవ్ ,గొర్రెలకాపరులు పాల్గొన్నారు.

అమ్మాయిలపై ర్యాగింగ్‌లను అరికట్టాలి

నవతెలంగాణ- కొల్లాపూర్



ప్రీతి, రక్షిత మరణాలపై విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలి. ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తారాసింగ్ సోమవారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ మాట్లాడుతూ రోజురోజుకు అమ్మాయిల పైన దాడులు ర్యాగింగ్లు పెరిగిపోతున్నాయి కాబట్టి అమ్మాయిలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నర్సంపేటలోని జమున కళాశాలలో రక్షిత అనే అమ్మాయి పైన రాగింగ్ చేయడం వలన ప్రిన్సిపాల్ కు కంప్లైంట్ ఇచ్చినా కానీ ఎలాంటి స్పందన లేకపోవడం వలన వారి బంధువుల ఇంటికి వెళ్ళిన సందర్భంలో మనస్థాపానికి గురై ఉరివేసుకొని చనిపోయారని గుర్తుచేశారు. ఇలా రోజురోజుకు కళాశాలలో, విశ్వవిద్యాలయంలో చదువుతున్న అమ్మాయిలు పైన దాడులు పెరిగిపోతున్నా గాని కళాశాల యజమాన్యాలు ఎలాంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరమన్నారు. కావున ఇప్పటికైనా పోలీసు వారు అమ్మాయిలా కళాశాలలో, హాస్టల్లో అవగాహన సదస్సులు పెట్టి అమ్మాయిలకు రక్షణ కల్పించే విధంగా ర్యాగింగ్ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి శివ వర్మవ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి భాస్కర్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామకృష్ణ ,భాను చందు ,వెంకటేష్ ,శివ చంటి, శ్రీకాంత్, వంశీ, సుభాష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర వర్క్‌షాప్‌లో పేట నాయకులు

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్క్ షాప్‌కు నారాయణపేట జిల్లా భవన నిర్మాణ కార్మికులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వర్క్ షాపులో జిల్లా నాయకులు తిమ్మప్ప మాట్లాడుతూ నారాయణపేట జిల్లా రిపోర్టు ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటంరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ మోహన్ రావు, నారాయణపేట జిల్లా నుండి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంతన్ గారి బలరాం, జిల్లా నాయకులు మేస్త్రి నరసింహులు పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రాలకు బియ్యం పంపిణీ చేయాలి

• జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

ధరూర్ : జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు నేరుగా బలవర్ధకమైన బియ్యం పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాల్‌లో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 713 అంగన్వాడీ సెంటర్లకు గతంలో చౌక ధర దుకాణాల ద్వారా బియ్యం సరఫరా జరిగేవని, ఈ నెల నుంచి నేరుగా అంగన్వాడీ కేంద్రాలకు బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. చిన్నారులకు పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ , డీ.ఎం ప్రసాద రావు, శిశు సంక్షేమ అధికారి ముసాయిదా బేగం తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు ఎంపీపీ విరాళం

నర్వ : రాయికోడ్ గ్రామం లో మహాత్ముల విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు తన వంతు సహాయంగా నర్వ ఎంపీపీ కే జయరాములు శెట్టి పిల్లర్ నిర్మాణానికి అయ్యే ఖర్చును భరించి పిల్లర్ను తయారు చేసి ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు కందుకూరి శ్రీనివాసులు, జీ ఆంజనేయులు, రామాంజనేయులు గౌడ్, ఉప్పరి రవికుమార్, ఎం శంకర్, మ్యాథరి గోపాల్, ఎంపీపీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కూడా మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ఊట్కూర్ : మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలోని 1.3.4.5.6. అంగన్వాడీ కేంద్రాల్లో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్‌లో పిల్లలు టీచర్స్ గా వేసిన వేషధారణ చూపరులని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గీత, అంగన్వాడీ టీచర్స్ , ఆయాలు , పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

ఫేక్ కాల్స్ పై కేసు నమోదు

ఊట్కూర్ : ఫేక్ కాల్స్‌కు నమ్మి మోసపోయిన సంఘటన ఉట్కూరు మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ రాములు తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. మండలంలోని నిల్ గుర్తి గ్రామానికి చెందిన పోతురాజు ఆంజనేయులుకి 6 .2.2023న ఉదయం బజాజ్ ఫైనాన్స్ నుంచి లోన్ ఇస్తామని చెప్పి నార్మల్ మెసేజ్ చేయగా ఆధార్ కార్డు పాన్ కార్డును వాట్సాప్ నెంబర్ కు పంపించాలని నెంబర్ పెట్టారు. అతని వాట్సాప్ ద్వారా వాళ్లకి ఆధార్ కార్డు పాన్ కార్డు పెట్టగా మీకు లోన్ శాంక్షన్ చేస్తాం కాకపోతే జీఎస్టి టీడీఎస్ ఆర్బిఐ చార్జెస్ ఇవ్వమని అడగగా ఆయన వెంటనే ఆయన మాటలు నమ్మి రూ.8800లను పోగొట్టుకోవడం జరిగింది. దీనికి 1930కు కాల్ చేసి కంప్లేట్ చేయగా కంప్లేట్ ను సైబర్ సెల్ నుంచి ఉట్కూరు పోలీస్ స్టేషన్ కి రాగా దీనిపై ఎస్ఐ రాములు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎటువంటి ఫేక్ కాలనీ నమ్మవద్దని తెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పవద్దని సూచించారు. బ్యాంకు వారు పోస్ట్ ఆఫీస్ వారు ఎవరు కూడా ఓటీపీలు అడగరని, జాగ్రత్తగా ఉండాలని ఆయన ప్రజలకు సూచించారు.

లబ్ధిదారులకు చెక్కుందజేత

ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల టౌన్ వేదనగర్ చెందిన లబ్దిదారుడు కేదర్ చికిత్స నిమిత్తం కీ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయ నిధి రూ.48,000ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓం అనేది మూడు వర్ణాల కలయిక

నర్వ : ఓం అనే అక్షరం పైకి కనిపిస్తుంది కానీ దీనిలో 'అ-ఉ-మ్ అనే మూడు అక్షరాలు దాగి ఉన్నాయని బ్రహ్మకుమారి సమత బైంజి అన్నారు. సోమవారం నర్వ మండల పరిధిలోని రాయికోడ్ గ్రామంలో ని ఉచిత రాజయోగ శిక్షణ కేంద్రంలో బ్రహ్మకుమారి ఈశ్వరయ్య విశ్వవిద్యాలయం గీత పాఠశాలలో సమత బైంజి భక్తులను ఉద్దేశించి భక్తి బోధిస్తూ .. భక్తుల మధ్య జెండాను ఆవిష్కరించి ఓం ధ్యానంపై సూచించారు. కార్యక్రమంలో గ్రామ భక్తులు భాగస్వాములు అయ్యారు.

మహిళలు షీ టీమ్స్ ను వినియోగించుకోవాలి

కందనూలు : జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సులో సోమవారం స్థానిక బాల వెంకటరమణ, షీ టీం విజయలక్ష్మి ,ఏ ఎస్ ఐ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న షీ టీం బృందం ప్రభుత్వ విద్య సంస్థలలో ఈవ్ టీజింగ్ పై రక్షణ కొరకు షీ టీం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎలాంటి వేధింపులకైనా గురి అవుతున్న బాలికలైన మహిళలైన షీ టీమ్స్ ను వినియోగించుకోలన్నారు. అమ్మాయిలు స్కూల్లో సేఫ్ గా ఉన్నప్పటికీ ఎక్కడైనా మగవారి ద్వారా వేధింపులకు గురి అయితే వెంటనే షీ టీం నెంబర్ 8712657676 కు లేదా100 నంబర్ కి ఫోన్ చేసి మీ సమస్యను అధిగమించవచ్చునని అన్నారు.1098 కి ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో స్కూలుహెడ్మాస్టర్ విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం షీ టీమ్ మెంబర్ వెంకటయ్య చైల్డ్ లైన్ సభ్యురాలు శ్రీజ లు పాల్గొన్నారు

'పంటను అమ్ముకునేందుకు అవస్థలు తప్పడం లేదు '

ఉండవెల్లి : రైతు ఆరుకాలం కష్టించి పండించిన పంటను అమ్ముకునేందుకు అవస్థలు తప్పడం లేదని ఉండవెల్లి పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ గజేంద్ర రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వమని గొప్పలు చెబుతున్న పూర్తిస్థాయిలో ఆచరణలో లేని దుస్థితి ఉన్నది. పప్పు శనగలు కొనుగోలు చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసిన క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అది అమలుకు నోచుకోని దుస్థితి కనబడుతుంది. అల్లంపూర్ నియోజకవర్గం లోని మానవపాడు. క్యాతూరు అల్లంపూరు పరిధిలోని వ్యవసాయ సహకార సంఘం సొసైటీ ద్వారా పప్పు సెనగల కొనుగోలు కొనసాగుతున్నాయి. ఉండవెల్లి మండల లోని శనగలు సాగు చేసిన రైతులకు నేటికీ కేంద్రం ప్రారంభం కాకపోవడంతో నిరీక్షణతో రైతుల ఎదురుచూస్తున్నారు. అల్లంపూర్ నియోజకవర్గం లోని ఉండవెల్లి రా బి సాగుకు పప్పు సెనగ పంట ప్రధానమైనది. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రం ప్రారంభానికి కూడా నోచుకోని దుస్థితి ఉన్నది. సమీపంలోని రైతులు ప్రారంభించిన సొసైటీల సహాయంతో పప్పు సెనగలు అమ్ముకొని వెళు తున్నారు. ఉండవెల్లి మండలం లోని ఇంతవరకు ప్రారంభించకపోవడంతో కేంద్రం లోని రైతులు నిరీక్షణతో ఎదురుచూస్తున్నారు. వెంటనే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

అంగన్వాడీ కేంద్రంలోనే పౌష్టికాహారం తినాలి

నవ తెలంగాణ - ఊట్కూర్



గర్భిణీలు అంగన్వాడి సెంటర్‌లో నే పౌష్టికాహారం తినాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ గీత అన్నారు. సోమవారం మండలం లోని బిజ్వార్ గ్రామంలోని మూడవ అంగన్వాడీ సెంటర్‌లో తల్లుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్‌కు ప్రతినెల అందించే పౌష్టికాహారం పై పిల్లలు, బలింతలు, గర్భిణులకు అందించే పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. అనంతరం ప్రాదమ్ ఫౌండేషన్ వారు ఇచ్చిన ప్రీ స్కూల్ కిట్‌ను అందజేశారు. స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సావిత్రమ్మ మహిళా సంఘం లీడర్ పద్మమ్మ అంగన్వాడీ టీచర్ శ్వేతాతో పాటు తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.

కోనోకార్పస్‌వృక్షం యమ డేంజర్

- అందం ఆకర్షణ చక్కని.
- పచ్చదనంతో కనిపించే కోనో కార్పస్ మొక్క
- విష వృక్షం యమ డేంజర్ చెట్టు.
- పక్షులు వాలవు పశువులు తినవు.
- ప్రపంచ దేశాలు నిషేధం
- పట్టించుకొని అధికారులు

ప్రభుత్వ ఆదేశాల మేరకు మొక్కల పెంపకాన్ని స్వాగతించిన పర్యావరణ వేతలు తమ వంతు సహకారం అందించడంతో కోనో కార్పస్ మొక్కలు ఇండ్లు వీధుల వెంబడి ప్రధాన రోడ్డు ఇరువైపులా ఈ వృక్షాలు వెలిశాయి..ప్రస్తుతం నిపుణుల హెచ్చరికతో కొన్ని ప్రాంతాల్లో తొలగించారు.



నవతెలంగాణ - అయిజ

అయిజ మున్సిపాలిటీలో కోనో కార్పస్ విషపు కొరల మొక్కలతో నిండిపోయిన పట్టణం. ఐజ మున్సిపల్ శాఖ బృందం...హరితహారంలో భాగంగా వెలిసిన ఈ చెట్లు గ్రామ నుండి మొదలుకొని పట్టణ మరియు జిల్లా వరకు అడుగ ుడుగునా పెరిగిన చెట్లను తొలగించాలంటూ ప్రజలు కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మొక్కల పెంపకాన్ని స్వాగతించిన పర్యావరణ వేతలు తమ వంతు సహకారం అందించడంతో కోనో కార్పస్ మొక్కలు ఇండ్లు వీధుల వెంబడి ప్రధాన రోడ్డు ఇరువైపులా ఈ వృక్షాలు వెలిశాయి..ప్రస్తుతం నిపుణుల హెచ్చరికతో కొన్ని ప్రాంతాల్లో తొలగించారు.కానీ ఐజ మున్సిపాలిటీలో నిషేధిత మొక్కలతో పట్టణం నిండుకుపోయింది. దీంతో స్కిన్, ఎలర్జీ శ్వాస సంబంధ సమస్యలు అస్తమ ఉబ్బసం ఉన్నోళ్లకు ఇబ్బందులు మొదలవుతాయని నిపుణులు తెలిపారు. అదేవిధంగా ఈ మొక్కను ప్రపంచ దేశాలు నిషేధించాయి. భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం భూగర్భ జలాల్లో పైప్ లైన్ కేబుల్ వ్యవస్థకు నష్టం కతర్ కువైట్ దేశాల్లో ఈ మొక్క నిర్మూలనకు చర్యలు చేపట్టారు. మన మున్సిపాలిటీలో పెంచుతున్నారు.దీంతోఇండ్ల మధ్యలో చిన్నపిల్లలు వృద్ధులు అనారోగ్య సమస్యలు ఉన్న వ్యక్తులు ఉంటారు. వారిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందంటూ పట్టణ వాసులు పలువురు విమర్శిస్తున్నారు. కనుక ఇలాంటి వృక్షాలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్న 9వ వార్డు ప్రజలు పట్టణ ప్రజలు కోరారు.

విషపు చెట్టుపై అవగాహన కరువు



వేసవి కాలం రావడంతో ఇండ్ల దగ్గరే చిన్నారులు వృద్దులు అనారోగ్య సమస్యలు ఉన్న వ్యక్తులు పచ్చదనంతో ఉన్న కోనో కార్పస్ చెట్ల కింద కూర్చుంటారు. ఈ విషపు చెట్టుపై అవగాహన లేని జనం అనారోగ్య పాలవుతారు.

డి ఆదిలక్ష్మి ఐజ టీఎల్ఎఫ్ మండల మాజీ అధ్యక్షురాలు

ప్రభుత్వం నిషేధిత మొక్కలను తొలగించాలి



ప్రభుత్వం నిషేధిత మొక్కలను తొలగించాలి. ప్రజల ఆరోగ్యాల పై బాధ్యత లేకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.

ఎం ఈరన్న,
అయిజ మాల మహానాడు సీనియర్ నాయకులు

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి : కలెక్టర్లు



నవతెలంగాణ - నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి ఫిర్యాదులను కలెక్టర్ కోయ శ్రీహర్ష స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను క్షుణంగా పరిశీలించి ఫిర్యాదు దారులకు చట్ట ప్రకారంగా న్యాయం జరిగే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అలసత్వం చేయకుండా చట్ట ప్రకారం పరిష్కరించేవిధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, నాగేందర్ ప్రసాద్, ఏవో నర్సింగ్ రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్: ప్రజాఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు , తాహసీల్దారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు 72 ఫిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలపై 60 , ఆసరా పెన్షన్లు 9, ఇతర సమస్యలకు సంబంధించి 3 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. గట్టు, ధరూర్, ఐజ ,మల్దకల్, ఆలంపూర్ మండలాలకు సంబం ధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఫిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్,ఆర్‌డిఓ రాములు, ఏవో యాదగిరి, సుపరింటేన్డెంట్లు రాజు, మదన్ మోహన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 7 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి ఫిర్యాదులను ఎస్పీ



నేరుగా స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐ,ఎస్ఐ లకు చట్ట ప్రకారంగా పరిశీలించాలని సూచించారు. సివిల్ కేసులను కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని బాధితులకు తెలిపారు. ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులను పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు. పోలీసులు ప్రజల మన్ననలను పొందేవిధంగా విధులు నిర్వహించి ప్రజలకు సరైన న్యాయం అందించే విధంగా భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. అధునాతన టెక్నాలజీ పెరుగుతున్న సందర్భంగా సైబర్ నేరాలు పెరుగుతున్నాయని కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930కు కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని కోరారు.

ఇండెంట్ ప్రకారం సాగునీళ్లు విడుదలవుతాయి : ఎమ్మెల్యే

నవతెలంగాణ -ఉండవల్లి



రైతులు అధైర్య పడవద్దని సాగునీళ్ల ఇండెంట్ ప్రకారం మార్చి చివరి వరకు నీరందిస్తామని స్థానిక ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. సోమవారం తుమ్మిళ్ల లిఫ్ట్ దగ్గరకు చేరుకొని సాగు నీటి విడుదల చేశారు. పంటలు ఎండిపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లిఫ్ట్ సమీపంలో ఉన్న సంచులను తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. తుమ్మిళ్ల లిఫ్ట్ ద్వారా రైతులకు సాగు నీళ్ల ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రైతు సంక్షేమ కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులను నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేట్ అనుకూల బడ్జెట్: సీపీఐ(ఎం)

నవతెలంగాణ - అలంపూర్

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ అనుకూలంగా ఉందంటూ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రాజు, ఆలంపూర్ మండల కార్యదర్శి నరసింహ విమర్శించారు. సోమవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ కేంద్ర కమిటీ పిలుపుమేరకు ఆలంపూర్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అధాని, అంబానీ లాంటి కార్పొరేట్ వ్యక్తులకు లాభాలు తెచ్చే విధంగా ఉందన్నారు. బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు నిధులు తగ్గించారని అన్నారు. దేశానికి వెన్నెముక లాంటి వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ కి భారీగా నిధులు తగ్గించారని, సబ్సిడీ పై రైతులకు ఇస్తున్న ఎరువులు విత్తనాలకు బడ్జెట్లో కోత విధించారన్నారు. రక్తహీనతతో బాధపడే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సేవలందిస్తున్న ఐసీడీఎస్ కు నిధులు తగ్గించి ప్రవేటికరణ చేసే ప్రయత్నం కేంద్రం చేస్తుందని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు బడ్జెట్ లో పెద్దపీట వేశారని, వచ్చే ఏడాది వస్తున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ రూపొందించారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రా నికి నిధులు తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న కేరళ, ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, తెలంగాణ లాంటి రాష్టలకు మొండిచేయి చూపారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకటస్వామి, చిన్న రాయుడు, సుంకన్న, శాషు పాల్గొన్నారు.

సబ్‌జైలును డీఐజీ పరిశీలన



నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని కోర్టు భవనం పక్కలో శిథిలావస్థలో ఉన్న సబ్ జైలు స్థలాన్ని హైదరాబాద్ రేంజ్ జైళ్లశాఖ డీఐజీ ఎన్. మురళిబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న సబ్ జైల్ స్థలంలో నూతనంగా పెట్రోల్ బంక్ ఏర్పాటుపై పరిశీలించడం జరిగిందని జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు తో చర్చించారు. త్వరలో ఆ ప్రదేశంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసి సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు ఉపాధి కల్పించడం జరుగుతుందని డీఐజీ తెలిపారు. జిల్లా సబ్ జైలర్ డీఎస్పీ వెంకటేష్, పేట సీఐ రవిబాబు, ఎస్సై సురేష్ తదితరులు ఉన్నారు.

తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఎందుకు లేదు

• బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు
ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ- అలంపూర్

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల హక్కుల కోసం పనిచేసే చట్టబద్ధమైన, స్వయం ప్రతిపత్తి గల ఎస్సీ ఎస్టీ కమీషన్ ఎందుకు ఏర్పాటు చేయడంలేదో రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీల రక్షణ, వారి హక్కులపై చిత్తశుద్ధి ఉంటే, ఎస్సీ ఎస్టీ కమీషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పేరు సెక్రటేరియట్‌కు పెట్టి,125 అడుగుల విగ్రహం పెట్టి మరోసారి పేదలను మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా సోమవారం 189వ రోజు అలంపూర్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీతి మరణిస్తే కేవలం 10 లక్షలు ప్రకటించి చేతులు దులుపు కున్నారని విమర్శించారు. ఆత్మహత్యకు ముందే కాలేజీ యాజమాన్యానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అందువల్లనే ప్రీతీ చనిపోయిందని విమర్శించారు. కాలజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీవో నెం. 98 ప్రకారం శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంతో ముంపుకు గురైన ప్రాంతాలకు పరిహారం అందించి, ఉద్యోగం ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. ఆంధ్ర ప్రాంతంలో రెండువేల ఉద్యోగాలు ఇస్తే, తెలంగాణకు చెందిన ప్రజలకు అన్యా యం చేశారన్నారు. అలంపూర్ మండలంలో సుల్తానపూర్, జిల్లెలపాడు, ర్యాలంపాడు ప్రాంతాలకు రోడ్డు, కనీస సౌకర్యాలు కూడా లేవని అన్నారు. ర్యాలంపాడుకు చెందిన సర్వే నెం.72 లో గల 40 ఎకరాల పేదల భూమిని గుంజుకొని ఎర్రమట్టి వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే, మంత్రులకు, అధికారులకు చెప్పినా ప్రయోజనం లేదన్నారు. ఈ గ్రామాల ప్రజలకు ఇల్లు, భూమి లేదని ప్రభుత్వం ఇస్తామన్న డబుల్ బెడ్రూం ఇళ్లు, మూడెకరాల భూమి పంపిణీ చేయలేదని విమర్శించారు. కనీసం గ్యాస్ కనెక్షన్ కూడా లేని గ్రామాలుండడం దారుణమన్నారు. జిల్లెలపాడు, సుల్తానపూర్, ర్యాలంపాడు, సింగవరం 2, సింగవరం1, కాశీపురం గ్రామాల్లో పర్యటించారు. ఈ యాత్రలో రాష్ట్ర నాయకులు మౌలానా షఫి, అబ్రార్ హుస్సేన్, గద్వాల జిల్లా అధ్యక్షులు కేశవులు, మహిళా నాయకురాలు రాములమ్మ, నియోజకవర్గ నాయకులు మహేష్, కనకం బాబు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధిపై ప్రజలలో అవగాహన కల్పించాలి: కలెక్టర్

నవతెలంగాణ- నారాయణపేట టౌన్



జిల్లా కేంద్రంలోని చిన్నపిల్లల ఆసుపత్రిలో ఉన్న క్యాన్సర్ స్పెషల్ వార్డును సోమవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించడం ఎంతో అవసరం అని సూచించారు. ఎంతమంది వ్యాధిగ్రస్తులు ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారని, డయాలసిస్ రోగుల వివరాలుచ, ఆసుపత్రిలో మెడికల్ సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రిజిస్టర్లను పరిశీలించారు. రోజుకు ఎంతమంది ఓపీలు వస్తున్నారని, సమయానికి వైద్యం అందించాలని, నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ఆస్పత్రిలో ఉన్న రోగులతో వారి సౌకర్యాలపై అర తీయగా నీటి కొరత ఉందని రోగులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ అందుకు సానుకూలంగా స్పందించి త్వరలో నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. తనిఖీ సమయంలో కలెక్టర్‌తో పాటు జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ రంజిత్ కుమార్, నర్సింగ్ సూపరింటెంట్ సరోజ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీని వెంటనే విడుదల చేయాలి

నవతలంగణ - ధరూర్

గద్వాల రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ వర్కర్లకు పీఆర్సీని వెంటనే అమలు చేయాలని గద్వాల నియోజకవర్గంలోని గ్రామపంచాయతీ వర్కర్లు ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కార్మికులు నిరసన తెలిపారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ మాట్లాడుతూ.. మల్టీపర్పస్ కింద పనిచేస్తున్న కార్మికులకు నెలకు రూ. 26 వేల వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ఇంతవరకు అమలు కావడం లేదని ఆరోపించారు. సమాన పనికి సమాన వేతనం ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. సుప్రీంకోర్టు తూర్పు ఇచ్చి మూడేళ్ల గడుసున్న ఇప్పటివరకు పిఆర్సి అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికులకు పీఆర్సీని వెంటనే ఇవ్వాలని, లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు బీచుపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ జిల్లాకోశాధికారి గోవిందు చంద్రాములు శీను గోపాల్ బుజ్జన్న హనుమంతు రాముడు బిసన్న విష్ణు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభల పోస్టర్ల విడుదల

నవతలంగణ - ధరూర్

జోగులాంబ గద్వాల జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మార్చి 9న జరిగే దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర మహాసభల పోస్టర్లను సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని హరిత టూరిజం హెూటల్ నందు జరిగే రాష్ట్ర మహాసభలకు హాజరుకావాలని కోరుతూ ఎమ్మెల్యేను ప్రత్యేకంగా ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రం, జోగులాంబ గద్వాల జిల్లాలోని దళిత జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షుడు దాదేపోగు వెంకటన్న, జర్నలిస్టులు కురుమన్న, సుగంధర్ నాథ్, రజినీకాంత్, సత్యం, తిరుమల్, లవకుశ, తిరుమలేష్, పాల్గొన్నారు.

అంబేడ్కర్ చూపిన దారిలో నడవాలి

నవతెలంగాణ - ధరూర్

అంబేడ్కర్ చూపిన దారిలో నడవాలని అంబేడ్కరిస్టులు, వక్తలు వేమన్న , దేవప్పా అన్నారు.కేటీ దొడ్డి మండల అధ్యక్షుడిగా సొంపురం ఆంజనేయులు , ఉపాధ్యక్షుడిగా ఇర్కిచెడు సిద్దప్ప , నందిన్నే సురేష్, చుక్క నర్సింహులు,యార్సందొడ్డి రాముడు ప్రధాన కార్యదర్శిగా సుల్తాన్ పురం రామకృష్ణ ప్రచార కార్యదర్శులుగా రాజబండ నాగరాజు, ఇర్కిచేడు ఆంజనేయులు కోశాధికారిగా గువ్వలదిన్నేజోగులాంబ గద్వాల జిల్లా , కేటి దొడ్డి మండల కేంద్రంలో యువజన సంఘం నూతన మండల కమిటీని జిల్లా అధ్యక్షులు మాచర్ల బుడకల ప్రకాష్, ఉపాధ్యక్షులు సల్కపురం ఆంజనేయులు , ప్రధాన కార్యదర్శి మార్లబీడ్ సుధాకర్, కోశాధికారి సుల్తాన్ పురం నాగరాజు, ఇర్కి చెడు ఆంజనేయులు అధ్యక్షతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గట్టు మండల అధ్యక్షుడు రాయపురం తిమ్మప్ప, ప్రధాన కార్యదర్శి మాచర్ల భీమన్న, మెంబర్ శాంతన్న,రాయచూర్ పట్టణానికి చెందిన నరసింహులు గురుపాద, రమేశ్, రవి, పాల్గొన్నారు.

జిల్లా పంచాయతీ కార్యాలయం పరిశీలన



ధరూర్:గద్వాల జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురైంది. అగ్నిప్రమాదంలో కంప్యూటర్లు, ఫైల్స్ దగ్ధమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కార్యాలయం పంచాయతీరాజ్ కార్యాలయ ప్రాంగణం వెళ్లి పరిశీలించారు. జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి తో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరో గుర్తు తెలియని దుండగులు కార్యాలయం తాళాలు పగులగొట్టి కావాలని ఈ పని చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై విచారణ జరిపించి కారణమైన వారికి వెంటనే శిక్షించాలని పోలీస్ వారికి సూచించారు. ఎమ్మెల్యే వెంట కే.టీ దొడ్డి మండల వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, ధరూర్ మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, మల్దకల్ మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి నవీన్ రెడ్డి , పంచాయతీరాజ్ శాఖ జిల్లా అధికారి శ్యామ్, సిబ్బంది పాల్గొన్నారు.

నిందితులను అరెస్టు చేయాలి

నవ తెలంగాణ- మరికల్

నిందితులను అరెస్టు చేయాలని గ్రామస్తులు, వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కల్లు దుకాణాన్ని బంద్ చేయమని భయపెట్టారు. దుకాణం నడుపుతున్న వ్యక్తితో గొడవకు దిగారు. అటు నుంచి వెళుతున్నటువంటి దళిత అనిత ఎందుకు మహిళతో గొడవ పడుతున్నారని అడుగుతున్నంతలోనే ఆమెపై దాడి చేసి కులం పేరుతో దూషించి నానా బూతు పదాలతో తిడుతూ పాదయాత్రలో పాల్గొంటావా అంటు నానా బూతు మాటలు తిడుతు దాడి చేసినట్లు పేర్కొన్నారు. మధ్యన వచ్చిన గోవిందమ్మ పై దాడి చేశారన్నారు. పాదయాత్రకు పోతారా అంటూ తిట్టారు విష్ణువర్ధన్ రెడ్డి ఏకంగా ఆమెపై దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడినుండి ఇల్లు, ఇల్లు తిరుగుతూ మహిళలను నానా బూతులు తిడుతూ, గ్రామపంచాయతీ దగ్గర ఇథత్తనాల వ్యతిరేక పోరాట కమిటీ, చిత్తనూరు యువకుమండలి ఏర్పాటు చేసుకొని ఉన్న దీక్ష టెంట్‌ను ధ్వంసం చేశారన్నారు. ఆ తర్వాత ఊరు మొత్తం తిరుగుతూ అన్ని షాపులను బలవంతంగా బంద్‌చేయించారన్నారు. బంద్ చేయని వారిపై దాడి చేశారని వాపోయారు. వారి ఆగడాలను సహించని గ్రామ మహిళలు తిరగబడ్డారని, అక్కడికి చేరుకున్న పోలీసులతో దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. చిత్తనూర్ పరిసర ప్రాంతాల్లో ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాన్ని జీర్ణించుకోలేని వారు కంపెనీ వారు ఇస్తున్న ముష్టి డబ్బులకు ఆశపడి ప్రజలపై దాడిచేయడం సిగ్గుచేటని విమర్శించారు. దాడికి పాల్పడ్డ నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు . కార్యక్రమంలో కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.చక్రవర్తి కులనిర్మూలన పోరాట సమితి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు డీ చంద్రశేఖర్, పాలమూరు అధ్యయన వేదిక నాయకులు సుదర్శన్ , మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు జీర్గల్ నగేష్ , నాయకులు నాగరాజు మరియు చిత్తనూర్, ఎక్లాస్పూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.